క్లుప్తంగా

క్షయ నిర్మూలనే లక్ష్యం

మదనపల్లె రూరల్: క్షయ నిర్మూలనే లక్ష్యమని, వ్యాధిగ్రస్తులు క్రమంగా తప్పకుండా మందులు వాడాలని జిల్లా టీబీ ప్రోగ్రాం కో ఆర్డినేటర్ వెంకటసుబ్బయ్య, ప్రణీత్ తెలిపారు. గురువారం మదనపల్లె టీబీ యూనిట్ పరిధిలోని మొండి క్షయ రోగులను కలిసి మందులు మింగుతున్న విషయాలను అడిగి తెలుసుకున్నారు. టీబీ వ్యాధిగ్రస్తులను అందుతున్న సేవలు గురించి ,టీబీ డాట్ సెంటర్ నిర్వహణ ఏ విధంగా ఉంది? ల్యాబ్‌లో గల్ల పరీక్షలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. టీబీ సెంటర్‌లో రికార్డులు పరిశీలించారు. కార్యక్రమంలో టీబీ సూపర్‌వైజర్ ప్రభాకర్, శాంతి, సుశీల, వనజకుమారి తదితరులు పాల్గొన్నారు.

శుభ్రతతోనే ఆరోగ్యం



మాట్లాడుతున్న డాక్టర్ శ్రీగిరీష్మా

పీలేరు : పరిశుభ్రతతోనే ఆరోగ్యంగా ఉంటారని తలపుల పీహెచ్‌సీ వైద్యాధికారిణి శ్రీగిరీషా అన్నారు. గురువారం మండలంలోని తలపుల జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు సీజనల్ వ్యాధులు, నివారణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు లక్ష్య సాధనలో ముందుకు వెళ్లాలంటే వ్యక్తి పరిశుభ్రతతోపాటు పరిసరాల పరిశుభ్రత పాటించాలని తెలిపారు. ఆరోగ్య సూత్రాలు పాటిస్తూ పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. దోమకాటుకు గురి కాకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ కొండయ్య, హెచ్‌ఎం రెడ్డెప్ప, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పార్టీకి పూర్వ వైభవం తెస్తాం



పీలేరు : పార్టీకి పూర్వ వైభవం తెస్తామని వైఎస్సార్‌సీపీ మహిళా విభాగం రాష్ట్ర జాయింట్ సెక్రటరీ డి. హరిత అన్నారు. వైఎస్సార్‌సీపీ మహిళా విభాగం రాష్ట్ర జాయింట్ సెక్రటరీగా పీలేరుకు చెందిన డి. హరితను నియమిస్తూ పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి ఉత్తర్వులు వెలువడ్డాయి. పీలేరు వైస్ ఎంపీపీగా పని చేస్తున్న ఆమె సేవలను గుర్తించిన పార్టీ అధిష్టానం మహిళా రాష్ట్ర జాయింట్ సెక్రటరీగా నియమించింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తనకు ఈ పదవి రావడానికి సహకరించి మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ మిథున్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు.

హాకథాన్‌లో విద్యార్థుల సత్తా



విద్యార్థులను అభినందిస్తున్న కాలేజీ యాజమాన్యం

మదనపల్లె సిటీ: తిరుపతి పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో జరిగిన అమరావతి కాంటమ్‌వాలీ హాకథాన్–25 సెమీ ఫైనల్స్‌లో స్థానిక ఆదిత్య ఇంజనీరింగ్ కాలేజీలో మూడో సంవత్సరం బీటెక్ విద్యార్థులు సత్తా చాటారు. టీవ్ రన్నర్‌గా నిలిచారు. వీరిని గురువారం కాలేజీలో కాలేజీ డైరెక్టర్ రామలింగారెడ్డి, చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి, నాగమల్లారెడ్డి , ప్రిన్సిపాల్ రాయుడుఅభినందించారు.

ఘర్షణపై పోలీసుల విచారణ

బి.కొత్తకోట: పర్యాటక కేంద్రం హార్సిలీ హిల్స్‌పై రెండు రోజుల క్రితం జరిగిన ఘర్షణ ఘటనపై గురువారం పోలీసులు విచారణ చేపట్టారు. గాలి బండపై రాత్రి వేళ సందర్శకులు, కాంట్రాక్టు పనులు చేస్తున్న వ్యక్తుల మధ్య గొడవ చోటుచేసుకుంది. ఇది ఘర్షణకు దారి తీసింది. ఈ విషయం మదనపల్లె సబ్ కలెక్టర్ దష్టికి వెళ్లడంతో విచారణకు ఆదేశించినట్టు తెలిసింది. ములకలచెరువు, మదనపల్లె సీఐలు కొండపైకి వచ్చి విచారణ చేశారు. గొడవ ఎలా జరిగింది, ఎందుకు జరిగింది, దానికి కారణాలను తెలుసుకునేందుకు విచారించారు. కాగా ఇటీవల కాలంలో కొండపై ఘర్షణలు తరచూ చోటుచేసుకుంటున్నాయి.

నూతన కార్యవర్గం ఎన్నిక

కలికిరి: జేఎన్టీయూ ఇంజినీరింగ్ కళాశాల ఏపీ ఔట్‌సోర్సింగ్ కార్పొరేషన్ సర్వీసెస్ (ఏపీసీఓఎస్) ఉద్యోగుల సంఘం అధ్యక్షుడిగా షేక్ రియాజుల్లా(పండు)ను ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు ఏకగ్రీవంగా గురువారం కళాశాలలో జరిగిన సమావేశంలో ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షుడిగా డి.రవీంద్ర, ఉపాధ్యక్షుడిగా డి.పద్మజ, ట్రెజరర్‌గా షేక్ ఇనాయతుల్లా, కార్యదర్శిగా ఎం.సిద్దయ్య, కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ అధ్యక్షులు రియాజుల్లా మాట్లాడుతూ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.

చెత్త వేస్తే జరిమానా

ములకలచెరువు : రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాల్లో చెత్తచెదారం, కోడివ్యర్థాలు వేస్తే జరిమాన తప్పదని కదిరి రైల్వే ఏఎస్ఐ శివారెడ్డి అన్నారు. గురువారం రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా పలు దుకాణ యజమానులకు రూ.3000 జరిమానా విధించినట్లు తెలిపారు. ఇలాగే వ్యవహరిస్తే జరిమానాతో పాటు కేసులు నమోదు చేస్తామని దుకాణదారులను హెచ్చరించారు.

సచివాలయం.. సేవలు దూరం

గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో కళకళలాడిన గ్రామ, వార్డు సచివాలయాలు వెలవెలబోతున్నాయి. ప్రజల వద్దకు పాలన, గ్రామ స్వరాజ్యమే లక్ష్యంగా మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హయాంలో తీసుకువచ్చిన సచివాలయ వ్యవస్థ మనుగడపై కూటమి ప్రభుత్వ నిర్లక్ష్యపు నీడలు కనిపిస్తున్నాయి. క్షేత్రస్థాయిలో పరిస్థితి చూస్తే ఇదే అర్థం అవుతుంది. సచివాలయాల సేవలకు ప్రజలు క్రమంగా దూరం అవుతున్నారు.

- గ్రామ స్వరాజ్యంపై కూటమి కక్ష
- సచివాలయ వ్యవస్థపై నిర్లక్ష్యం
- అలంకారప్రాయంగా కార్యాలయాలు

పెద్దతిప్పసముద్రం: గ్రామ స్వరాజ్యమే లక్ష్యంగా గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం తీసుకొచ్చిన సచివాలయ, ఆర్‌బీకే వ్యవస్థలను నిర్వీర్యం చేసే దిశగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోంది. గత ప్రభుత్వ పాలనలో సదరు భవనాలు నిత్యం ప్రజలతో కళకళలాడేవి. మండల స్థాయి అధికారుల పర్యవేక్షణ సైతం నిత్యం ఉండేది. ప్రజలు మండల



కందుకూరు గ్రామ సచివాలయం

కేంద్రానికి రాకుండా సమస్యలన్నీ క్షేత్ర స్థాయిలోనే పరిష్కారం అయ్యేవి. ప్రస్తుతం పరిస్థితి ఇందుకు భిన్నంగా ఉంది. అధికారుల పర్యవేక్షణ నామమాత్రమే. దీనికి తోడు సచివాలయాల్లో కీలకమైన శాఖలకు సంబంధించిన సిబ్బంది లేక ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు వర్ణనాతీతం. కొన్ని సచివాలయాల్లో అయితే ఒకరిద్దరు సిబ్బంది మాత్రమే వచ్చి వెళుతున్నారు. కందుకూరు, టి.సదుం, తుమ్మరకుంట–వన్‌లో పంచాయతీ కార్యదర్శులు ఇన్‌చార్జిలుగా ఉన్నారు. వీరు ఎప్పుడు ఎక్కడ అందుబాటులో ఉంటారో తెలియక సామాన్య ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. కందుకూరులో రెగ్యులర్ కార్యదర్శిగా పనిచేసే మనోహర్ బదిలీపై వెళ్లగా ఆయన స్థానంలో మద్దయ్యగారిపల్లిలో పనిచేసే సమరసింహారెడ్డికి ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగించగా సదరు అధికారి వ్యక్తిగత సమస్యల కారణంగా సెలవులో వెళ్లారు.

అధికారులు విఫలం

ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టడంలో మండల స్థాయి అధికారులు విఫలమయ్యారని ప్రజలు వాపోతున్నారు. అయితే పంచాయతీ కార్యదర్శి కోసం ప్రజలు ఇంటి పన్నులు, వివిధ ధ్రువపత్రాలు, సాల్వెన్సీ ధ్రువపత్రాల మంజూరు కోసం ప్రజలు 15 రోజులుగా సచివాలయం చుట్టూ కాళ్లరిగేలా ప్రదక్షిణలు చేస్తున్నా పట్టించుకునే నాథుడేలేడని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ తరుణంలో ప్రజా అవసరాల దృష్ట్యా కాట్నగల్లు సచివాలయంలో పని చేసే కార్యదర్శికి బుధవారం ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగించినా సదరు అధికారి అక్కడ పని చేసేందుకు వెనకడుగు వేస్తున్నారు. దీంతో కార్యదర్శి కోసం ప్రజలు పడరాని పాట్లు పడుతున్నారు. అదే విధంగా ఐదు గ్రామ పంచాయతీల్లో డిజిటల్ అసిస్టెంట్లు, మూడు పంచాయతీల్లో వెల్ఫేర్ అసిస్టెంట్ల పోస్టులు ఖాళీగా ఉండటంతో ప్రజలు తీవ్ర అసహనానికి గురవుతున్నారు. కనీసం ఇప్పటికైనా ప్రజా అవసరాలను గుర్తించి సిబ్బందిని నియమించాలని ప్రజలు కోరుతున్నారు.

కోళ్ల ఫారం నిర్వాహకులకు నోటీసులు

నిమ్మనపల్లె : కోళ్ల ఫారం వ్యర్థాల నిర్వహణలో నిర్లక్ష్యం కనపరిస్తే కఠినచర్యలు తీసుకుంటామని తహసీల్దార్ తపస్విని, ఎంపీడీఓ రమేష్‌బాబు కోళ్ల ఫారం నిర్వాహకులను హెచ్చరించారు. గురువారం రెడ్డివారిపల్లె పంచాయతీ పిట్టావాండ్లపల్లె వడ్డిపల్లె సమీపంలోని కోళ్లఫారంను ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్థానిక కోళ్ల ఫారం వ్యర్థాల వల్ల స్థానికులు బుధవారం తహసీల్దార్‌కు ఫిర్యాదుచేశారు. ఈ విషయంపై పత్రికల్లో వార్తలు ప్రచురితం కావడంతో స్పందించిన అధికారులు తనిఖీలు చేపట్టారు. కోళ్లఫారం యజమానికి నోటీసులు జారీ చేశారు. యజమాని కోళ్లఫారంను తాను ప్రైవేట్ పౌల్ట్రీ కంపెనీకి లీజుకు ఇవ్వడం జరిగిందని, ప్రస్తుతం వారి నిర్వహణలో ఉందన్నారు. అయితే, సమస్య పరిష్కరించేందుకు వ్యర్థాలను సక్రమంగా నిర్వహించేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. చుట్టుపక్కల గ్రామాలైన ఎనుగొండవారి



కోళ్లఫారం నిర్వాహకులతో మాట్లాడుతున్న అధికారులు

పల్లె, పిట్టావాండ్లపల్లెలో సమస్యలు ఏర్పడుతున్న నేపథ్యంలో కోళ్లఫారం మరో ప్రాంతానికి మార్చుకోవాలని సూచించారు. మూడురోజుల్లో పూర్తి స్థాయిలో పారిశుధ్యపనులు పూర్తిచేయాలని ఆదేశించారు. మరోసారి సమస్య ఉత్పన్నమైతే, కోళ్లఫారం సీజ్ చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీఓ బాలరాజు, పంచాయతీ కార్యదర్శి గాయత్రి, వీఆర్వో నాగరాజ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు సర్వే



సర్వే చేస్తున్న అధికారులు

బి.కొత్తకోట : స్థానిక రంగసముద్రం రోడ్డు విషయంలో సర్వే నిర్వహించాలని ఓ వ్యక్తి చేసిన ఫిర్యాదుపై గురువారం సర్వే చేపట్టారు. రహదారి భవనాల శాఖ డీఈ సూర్యనారాయణ, రెవెన్యూ సర్వేయర్ ముబారక్, సిబ్బంది సర్వే చేశారు. పూర్తి స్థాయిలో సర్వే చేసేందుకు సాంకేతిక సమస్య తలెత్తడంతో మరోసారి సర్వే నిర్వహించనున్నట్టు అధికారులు తెలిపారు.

రణభేరిని జయప్రదం చేయండి

మదనపల్లె సిటీ: విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈనెల 15 నుంచి 19వతేదీ వరకు జరిగే యూటీఎఫ్ రణభేరిని జయప్రదం చేయాలని ఆ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు సుధాకర్‌నాయుడు కోరారు. గురువారం యూటీఎఫ్ రణభేరి పోస్టర్లను స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఆవిష్కరించారు.కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి పురం రమణ, డివిజన్ కన్వీనర్ సుధాకర్, శీనప్ప, శ్రీనివాసులు, గంగులప్ప, రవీంద్ర, శ్రీధర్, చలపతినాయుడు తదితరులు పాల్గొన్నారు.

నివాళి

మదనపల్లె రూరల్ : రోడ్డుప్రమాదంలో మృతి చెందిన బీకే.పల్లె వైఎస్సార్ సీపీ నాయకుడు మస్తాన్‌ఖాన్ మృతికి నియోజకవర్గ వైఎస్సార్ సీపీ సమన్వయకర్త నిసార్ అహ్మద్ సంతాపం తెలిపారు. గురువారం బీకే.పల్లెలోని మస్తాన్‌ఖాన్ ఇంటికి వెళ్లి మృతదేహానికి నివాళులర్పించారు. కుటుంబసభ్యులను పరామర్శించారు. ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. బీకే.పల్లెలో వైఎస్సార్ సీపీ బలోపేతానికి మస్తాన్‌ఖాన్ చేసిన కృషిని గుర్తుచేసుకున్నారు. మస్తాన్‌ఖాన్ మృతి వైఎస్సార్ సీపీకి లోటు అని, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యాభివృద్ధిలో తల్లిదండ్రుల పాత్ర కీలకం

కేవీపల్లె : విద్యార్థుల పురోభివృద్ధిలో తల్లిదండ్రులది కీలకపాత్ర అని స్థానిక ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ డాక్టర్ శీనునాయక్ అన్నారు. గురువారం స్థానిక ఏపీ మోడల్ స్కూల్‌లో పదో తరగతి విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశలో పదో తరగతి చాలా ముఖ్యమైందని తెలిపారు. ఇంటి వద్ద విద్యార్థులను సెల్‌ఫోన్లు, టీవీలకు దూరంగా ఉంచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పేరెంట్స్ కమిటీ చైర్మన్ రెడ్డిబాషా, ఇన్‌చార్జి



మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ డాక్టర్ శీనునాయక్

ప్రిన్సిపాల్ చెన్నూరి బాలాజి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

15 నుంచి క్రీడాపోటీలు

మదనపల్లె సిటీ: మదనపల్లె మండల స్కూల్ గేమ్స్ ఈనెల 15 వతేదీ నుంచి నిర్వహించనున్నట్లు మండల స్పోర్ట్స్ కో ఆర్డినేటర్ శివశంకర్ తెలిపారు. 15న వాలీబాల్, కబడ్డీ, చెస్ జెడ్పీ ఉన్నత పాఠశాల సీటీఎంలో జరుగుతాయన్నారు. 16న మదనపల్లె జెడ్పీ పాఠశాలలో యోగా, ఖోఖో, బ్యాడ్మింటన్, 17న మదనపల్లె జెడ్పీ ఉన్నత పాఠశాలలో అథ్లెటిక్స్ పోటీలు, అండర్ 14,–17 బాల,బాలికలకు పోటీలు జరుగుతాయన్నారు. అన్ని ప్రభుత్వ, ప్రైవేటు,మున్సిపల్, మోడల్, గురుకుల, అన్ని మేనేజ్‌మెంట్ల పాఠశాలల విద్యార్థులు పాల్గొనవచ్చునన్నారు. గెలుపొందినవారు డివిజన్ స్థాయిలో జరుగు స్కూల్‌గేమ్స్ పోటీలకు అర్హత సాధిస్తారన్నారు. వీరి వెంట ప్రధానోపాధ్యాయుల ద్వారా ధ్రువీకరించినబడ్డ మిడ్‌డే మీల్ పత్రం, ఈవెంట్ ఎంట్రీ ఫార్మ్ తప్పనిసరిగా తీసుకురాలని సూచించారు.

పెద్దతిప్పసముద్రం: స్కూల్ గేమ్ ఫెడరేషన్‌లో భాగంగా మండల కేంద్రంలో ఈ నెల 15, 16 తేదీల్లో ఆటల పోటీలు జరుగుతాయని ఎంఈఓ–టూ గౌస్‌పీర్, మండల కోఆర్డినేటర్ జవహర్, హెచ్‌ఎం వేమనారి గురువారం పేర్కొన్నారు. మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులందరూ అండర్–14, 17 కేటగిరీలో కబడ్డీ, కోకో, వాలీబాల్, షటిల్, చెస్, యోగా , అథ్లెటిక్స్ పోటీలు నిర్వహిస్తామని అధికారులు తెలిపారు. గెలుపొందినవారు డివిజన్ స్థాయిలో జరుగు స్కూల్‌గేమ్స్ పోటీలకు అర్హత సాధిస్తారని పేర్కొన్నారు.

ప్రజాభిమాన నేత మిథున్ రెడ్డి



వాల్మీకిపురంలో కేక్ కట్ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే చింతల తదితరులు



మదనపల్లె: పేదలకు అన్నదానం చేస్తున్న నిసార్ అహ్మద్, అనీషా రెడ్డి, మహేష్ బాబు



పీలేరు ప్రభుత్వాస్పత్రిలో అన్నదానం చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

మదనపల్లె : ఎంపీ పీవీ మిథున్‌రెడ్డి ప్రజాభిమానం పొందిన నేత అని వైఎస్సార్‌సీపీ మదనపల్లె సమన్వయకర్త నిసార్ అహ్మద్ కొనియాడారు. గురువారం మదనపల్లి పట్టణం, రూరల్ మండలంలో ఎంపీ మిథున్ రెడ్డి జన్మదిన సందర్భంగా అన్నదానం చేశారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పాలు, పండ్లు పంపిణీ చేశారు. మండల కన్వీనర్ దండు కరుణాకర్ రెడ్డి, క్రిస్టియన్ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్, మాజీ వైస్ చైర్మన్ ఇర్ఫాన్ ఖాన్, జిల్లా వైద్యుల విభాగం అధ్యక్షులు డాక్టర్ అనిల్ కుమార్ రెడ్డి, రామకష్టారెడ్డి, శివయ్య, శ్రీనివాసులు, శివారెడ్డి , కౌన్సిలర్లు సుధాకర్, శ్రీనివాసులు, మునిశేఖర్, ఉదయ్ మోహన్ రెడ్డి, రమేష్ పాల్గొన్నారు.

అన్నదానం

ఎంపీ మిథున్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా గురువారం అన్నదానం ఏర్పాటు చేశారు. పోతబోలు సర్పంచ్ ఈశ్వరయ్య, ఎంపీటీసీ మురళి, తట్టి నాగరాజురెడ్డి, జయరాం, శివ, సహదేవ, శీనా, వక్ఫ్ బోర్డు మాజీ చైర్మన్ కరీముల్లా, కౌన్సిలర్ షబానా, మాజీ డైరెక్టర్ రవిచంద్రారెడ్డి పాల్గొన్నారు. సీటీఎంలో సర్పంచ్ ఆనంద పార్థసారథి, ఎంపీపీ రెడ్డమ్మ ఆధ్వర్యంలో గంగాభవాని ఆలయం ఎదుట 101 టెంకాయ కొట్టారు. ఖాదర్ బాషా, వీరప్రతాప్, కష్ణప్ప, శివా రెడ్డి, సుదర్శన్ రెడ్డి, ప్రకాష్ , అలీఖాన్, వెంకీ రాయల్, కిరణ్ పాల్గొన్నారు.

సత్కారం

ఎంపీ పీవీ మిథున్ రెడ్డిని ఆయన జన్మదినం సందర్భంగా గురువారం హైదరాబాదులో మదనపల్లె వైఎస్ఆర్సీపీ నేతలు ఘనంగా సత్కరించారు. మున్సిపల్ వైస్ చైర్మన్ వెంకటా చలపతి, ఏపీయూడబ్ల్యూజే స్టేట్ కౌన్సిల్ మెంబర్ అక్కులప్ప పాల్గొన్నారు.

రక్తదానం

బి.కొత్తకోట : ఎంపీ మిథున్ రెడ్డి జన్మదినం సందర్భంగా మాజీ ఎంపీపీ, వైయస్సార్సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు పాగొండ ఖలీల్ ఆధ్వర్యంలో గురువారం రక్తదాన శిబిరం ఏర్పాటు చేయగా 105 మంది పార్టీ కార్యకర్తలు, నేతలు, ప్రజలు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఖలీల్, మండల అధ్యక్షులు ప్రదీప్ రెడ్డి, ఎంపీపీ మహమ్మద్, జెడ్పీటీసీ రామచంద్ర, ఎంపీటీసీ రామ సుబ్బారెడ్డి, సర్పంచ్ సుబ్బిరెడ్డి, బిల్డింగ్ సొసైటీ చైర్మన్ బలరాంరెడ్డి, కో ఆప్షన్ నాసీర్, ఎస్ఎస్ ఫయాజ్, జాబీర్, దేవేందర్ రెడ్డి, శంకర్ రెడ్డి, రఘునాథరెడ్డి, నరసింహనాయుడు, కంచి కోదండ, కంచి కల్యాణ్, జీవి రామకష్ణ, సలీం, రఫీ పాల్గొన్నారు.

పీలేరు : ఎంపీ మిథున్‌రెడ్డి జన్మదినం సందర్భంగా గురువారం స్థానిక ప్రభుత్వాస్పత్రిలో సునీల్‌రెడ్డి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అలాగే తలపులలో శ్రీ లక్ష్మీ వృద్ధాశ్రమంలో అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సతీష్ రెడ్డి, పార్టీ మండల కన్వీనర్ దండు జగన్‌మోహన్‌రెడ్డి, నాయకులు మహితా ఆనంద్, చక్రధర్, షాకీర్, భాస్కర్‌రెడ్డి, నారే వెంకటరమణారెడ్డి, రాజేష్, ఎన్.వి. చలపతి, హరిత, జయపాల్‌రెడ్డి, నాగరాజమ్మ, లక్ష్మీదేవి, సఫూరా, రాజ్యలక్ష్మీ, బాలం నరేంద్రరెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, రిజ్వాన్, మహబూబ్‌బాషా, మదనమోహన్ నాయుడు, తిమ్మయ్య, రవి, ఇర్ఫాన్ పాల్గొన్నారు.

తంబళ్లపల్లె: మండల కేంద్రంలో గురువారం ఎంపీ మిథున్‌రెడ్డి జన్మదినం సందర్భంగా వైఎస్సార్‌సీపీ నాయకులు అన్నదానం చేశారు. మండల పార్టీ కన్వీనర్ చౌడేశ్వర్, బెంగళూరు మల్లికార్జునరెడ్డి, కిషోర్ రెడ్డి, భాస్కర్‌రెడ్డి, సురేంద్రనాథ్, శివారెడ్డి,వే మారెడ్డి, రామమూర్తి, కరీమ్, కోటిరెడ్డి, పద్మనాభరెడ్డి, తాళ్ల చంద్రశేఖర్, ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు.



బి. కొత్తకోట: రక్తదానం చేస్తున్న కార్యకర్తలు



తంబళ్లపల్లె: అన్నదానం చేస్తున్న నాయకులు

గుళికల మందు కొంటేనే యూరియా

- నిబంధన విధిస్తున్న ప్రైవేటు డీలర్లు
- అవస్థలు పడుతున్న రైతులు

గుర్రంకొండ: గుళికల మందుకొంటేనే యూరియా బస్తాలు ఇస్తామని రైతులను ప్రైవేట్ డీలర్లు ఇష్టానుసారం దోపిడీ చేస్తున్నారు. దీంతో ఓ రైతు అధికారులకు ఫిర్యాదు చేశాడు. మండలంలోని సరిమడుగు పంచాయతీ మంగన్నగారిపల్లెకు చెందిన లంకిపల్లె విజయేంద్ర అలియాజ్ బుజ్జి అనే రైతు గురువారం స్థానిక బస్టాండులోని ఓ ప్రైవేట్ ఎరువుల దుకాణంలో యూరియా బస్తాలు కొనుగోలు చేయడానికి వెళ్లాడు. డీలరు యూరియా కావాలంటే గుళికల మందు ప్యాకెట్ 5 కేజీల ప్యాకేట్ రూ. 380 పెట్టికొనుగోలు చేయాలని పేర్కొన్నారు. చేసేదిలేక రెండు బస్తాల యూరియాతో పాటు రెండు గుళికల మందు ప్యాకెట్లను కొనుగోలు చేశాడు. రసీదు ఇవ్వాలని రైతు కోరగా రసీదు ఇవ్వనని డీలరు తిరగబడ్డాడు. బిల్లులు కావాలంటే యూరియా ఇచ్చేది లేదంటూ డీలరు రైతును గద్దించాడు. చివరకు ఒక తెల్లకాగితం మీద రూ.1300 అంకెవేసి రైతుకు ఇచ్చాడు. కడుపుమండిన రైతు సదరు చీటిని తీసుకెళ్లి తహసీల్దార్ లక్ష్మీప్రసన్నకు చూపించి ఫిర్యాదు చేశారు. చివరకు కడపకు చెందిన విజిలెన్స్ అధికారులకు సదరు రైతు ఫిర్యాదు చేశాడు. అయితే సాయంకాలం వరకు ఎవరూ పట్టించుకోలేదని బాధిత రైతు బుజ్జి ఆవేదన చెందుతున్నాడు. అధికారులు స్పందించి చర్యలు చేపట్టాలని కోరుతున్నాడు.

స్థానికులకే యూరియా

పక్క మండలాల రైతులకు యూరియా ఇవ్వకూడదని మండల వ్యవసాయాధికారి రత్నమ్మ అన్నారు. గురువారం స్థానిక గ్రోమోర్ ఎరువుల దుకాణంలో యూరియా పంపిణీపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. వ్యవసాయశాఖ అధికారులు, సిబ్బంది ఆధ్వర్యంలో ప్రైవేట్ ఎరువుల దుకాణంలో రైతులకు యూరియా బస్తాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పక్క మండలాలకు చెందిన రైతులు పెద్ద ఎత్తున యూరియా కోసం గుర్రంకొండ పట్టణంలో పలు ఎరువుల దుకాణాలకు వచ్చారు. అయితే జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సొంతమండలం రైతులకే మొదట ప్రాధాన్యం ఇవ్వాలని, ఆ తరువాతే పక్కమండలాల రైతులకు ఇవ్వాలనే నిబంధనలతో చాలా మంది రైతులు వెనక్కు వెళ్లిపోయారు. ఈ కార్యక్రమంలో గ్రోమోరో మేనేజర్ రమేష్, వ్యవసాయశాఖ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.



ఏఓ నవీన్‌కుమార్‌రెడ్డికి ఫిర్యాదుచేస్తున్న సీపీఎం నాయకులు

యూరియా పంపిణీ చేస్తాం

రామసముద్రం: రైతులందరికీ యూరియా పంపిణీ చేస్తామని ఎంపీడీఓ గఫూర్, ఏఓ జాఫర్ తెలిపారు. గురువారం మండలంలోని ఊలపాడు గ్రామంలో రైతులకు యూరియా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏఓ మాట్లాడుతూ ఊలపాడు గ్రామంలో 230 యూరియా బస్తాలు పంపిణీ చేశామని పేర్కొన్నారు. అదేవిధంగా మండలంలోని రైతు సేవా కేంద్రాల ద్వారా రైతులకు ఒకొక్క బస్తా యూరియా పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.

అక్రమాలను అరికట్టండి

మదనపల్లె రూరల్ : యూరియా పంపిణీలో ఫర్టిలైజర్స్ దుకాణయజమానులు అక్రమాలకు పాల్పడుతున్నారని సీపీఎం జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు, గురువారం తహసీల్దార్ కిషోర్‌కుమార్‌రెడ్డి, ఏఓ నవీన్‌కుమార్‌రెడ్డికి ఫిర్యాదుచేశారు. ఈ సందర్భంగా సీపీఎం శ్రీనివాసులు మాట్లాడుతూ బెంగళూరురోడ్డులోని సూర్యకుమార్ ఫర్టిలైజర్‌కు సంబంధించిన దినేష్‌రెడ్డి, సోమశేఖర్‌లు యూరియా పంపిణీకి సంబంధించిన స్లిప్పులను ప్రభుత్వ అధికారుల ప్రమేయం లేకుండా నేరుగా రైతులకు పంచారన్నారు. దీంతో రైతులు పెద్ద సంఖ్యలో దుకాణం వద్దకు చేరుకుని యూరియా కోసం ఎగబడ్డారన్నారు. యూరియాను బ్లాక్‌చేసి తమకు కావాల్సిన వ్యక్తులకు అమ్ముకుంటున్నారని ఫిర్యాదు రావడంతో రైతుల తరఫున సీపీఎం జిల్లా కార్యదర్శి హోదాలో తాను వెళ్లి ఫర్టిలైజర్స్ యాజమాన్యాన్ని ప్రశ్నిండం జరిగిందన్నారు. దీంతో వారు సరైన సమాధానం చెప్పకపోగా, దౌర్జన్యం చేసి దాడికి యత్నించారన్నారు. స్లిప్పులు పంపిణీ ప్రభుత్వ అధికారుల ద్వారా రైతులకు పంపిణీ జరగాల్సి ఉందన్నారు. అయితే సూర్య ఫర్టిలైజర్స్ యజమానులు యూరియాను బ్లాక్‌మార్కెట్ ద్వారా అమ్ముకుంటున్నట్లు అనుమానం ఉందన్నారు. దీనిపై తహసీల్దార్, వ్యవసాయధికారి క్షేత్రస్థాయిలో విచారణ చేసి, అక్రమాలకు పాల్పడిన సూర్యఫర్టిలైజర్‌ను సీజ్‌చేసి, యజమానులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సీపీఎం నాయకులు నరసింహ పాల్గొన్నారు.

జీవీ ప్రసాద్ సేవలు ప్రశంసనీయం

మదనపల్లె సిటీ: వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయం ప్రకటించిన ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డు గ్రహీత జీవీ ప్రసాద్ సేవలు ప్రశంసనీయమని వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త నిసార్ అహ్మద్ అన్నారు. గురువారం పార్టీ కార్యాలయంలో జీవీ ప్రసాద్‌ను ఘనంగా సన్మానించారు. ప్రధానోపాధ్యాయుడిగా విద్యరంగంలో ఎనలేన సేవలు అందించారన్నారు. ప్రతి ఏడాది పాఠశాలలో విద్యార్థులకు ఉచితంగా విద్యాసామగ్రిని అందించారని గుర్తుచేశారు. ఆయన పదవీ విరమణ చేసినా పార్టీ కోసం తనవంతు సహాయ సహకారాలు అందించడం అభినందనీయమన్నారు. వైఎస్సార్‌సీపీ మహిళా నాయకురాలు షమీమ్‌అస్లాం, నాయకులు వేణు, మల్లికార్జునరెడ్డి పాల్గొన్నారు.

ప్రశ్నించినా కేసులేనా?

బి.కొత్తకోట : పంటలకు సరిపడా ఎరువులను సరఫరా చేయాలని కోరడం కూడా కూటమి ప్రభుత్వం భరించలేకపోతోందని, ప్రశ్నిస్తే కేసులు నమోదు చేసి వేధిస్తున్నారని సీపీఐ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం బి. కొత్తకోటలో జరిగిన మీడియా సమావేశంలో సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఎస్.మనోహర్ రెడ్డి, మండల కార్యదర్శి జి.రఘునాథ్ మాట్లాడుతూ సోమవారం మదనపల్లిలో పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఎరువులపై సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశామని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య పద్ధతిలో శాంతియుతంగా నిరసన వ్యక్తం చేయడం నేరమా అని ప్రశ్నించారు. ప్రజాస్వామిక పద్ధతిలో నిర్బంధాలు, అక్రమ అరెస్టులు, బైండోవర్ కేసులు, అక్రమ కేసులు బనాయించడం కూటమి ప్రభుత్వానికే పరిపాటిగా మారిందని మండిపడ్డారు. వామపక్ష నాయకులపై పెట్టిన కేసులపై తక్షణమే జిల్లా ఎస్పీ స్పందించి కేసులు ఉపసంహరించాలని డిమాండ్ చేశారు. అరెస్టులతో ప్రజా ఉద్యమాలను ఆపలేరని హెచ్చరించారు. కూటమి ప్రభుత్వం హామీలను అమలు చేయకుండా ప్రశ్నిస్తున్నవారిపై కేసులు పెడుతోందని తెలిపారు. ఈ సమావేశంలో సీపీఐ పట్టణ కార్యదర్శి ఎం.అష్రఫ్అలీ, రామచంద్ర, హబీబ్, గోపి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సీపీఐ నాయకులు

ప్రకృతి వ్యవసాయంతో అధిక దిగుబడులు

తంబళ్లపల్లె: ప్రకృతి వ్యవసాయంతో రైతులు పండించే పంటలతో ఆరోగ్యంతో పాటు అధిక దిగుబడి వస్తుందని ఫోర్డు సంస్థ ప్రతినిధి లలితమ్మ తెలిపారు. ఫోర్డు సంస్థ ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయం చేపట్టేందుకు గుండ్లపల్లి పంచాయతీని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేశారు. గురువారం ఆ రైతులకు ప్రకృతి వ్యవసాయం సాగుపై అవగాహన కల్పించేందుకు అజీమ్‌ప్రేమ్‌జీ ఫౌండేషన్ సహకారంతో వైఎస్సార్ కడప జిల్లా కల్లూరులో చేపట్టిన ప్రకృతి వ్యవసాయ క్షేత్రానికి టూర్ తీసుకెళ్లారు. అక్కడ సీఎస్‌ఏ సంస్థ ప్రతినిధులు ఆదినారాయణ, అభిషేక్‌కుమార్‌లు పంటల సాగు, పెట్టుబడి, పండించిన పంటల దిగుబడి, జీవన ఎరువులు, జీవామృతం వినియోగించే తీరుపై రైతులకు వివరించారు. కార్యక్రమంలో ఫోర్డు సిబ్బంది రమణ, సంపూర్ణ, అనిత, నరసింహులు, రైతులు పాల్గొన్నారు.

ఆర్టీసీ స్థలం పరిశీలన

పీలేరురూరల్ : స్థానిక ఆర్టీసీ గ్యారేజ్‌లోని ఖాళీ స్థలం లీజుకు ఇవ్వడానికి అధికారులు పరిశీలించారు. గురువారం తహశీల్దార్ ఎం. శివకుమార్, డీఎం ఎస్.ఎండి. రోషన్ గ్యారేజ్‌లో సర్వే నంబరు 538/1బీ/2లో ఖాళీగా ఉన్న 83 సెంట్ల స్థలాన్ని పరిశీలించారు. బీఓటీ కింద 33 సంవత్సరాలకు లీజుకు ఇవ్వడానికి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఎస్‌పీఎస్ ఇన్‌ఫ్రో కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్‌కు ఇవ్వడానికి లీజు అగ్రిమెంట్ కోసం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ఏఈలు లక్ష్మీనారాయణ, సిద్ధనాగులు, సర్వేయర్ రెడ్డిశేఖర్, వీఆర్వో సిద్ధయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ భూముల పరిశీలన

తంబళ్లపల్లె: మండలంలోని రెడ్డికోట సమీపంలో పర్రగొల్లపల్లి వద్ద ఏపీఐఐసీ గుర్తించిన ప్రభుత్వ భూములను గురువారం మదనపల్లె సబ్ కలెక్టర్ కల్యాణి పరిశీలించారు. ఏపీఐఐసీ ఆధ్వర్యంలో పారిశ్రామికంగా అభివృద్ధి చేయడానికి గతంలో రెడ్డికోట వద్ద 20 ఎకరాలు రెవెన్యూ ప్రభుత్వ భూమిని గుర్తించి ఉన్నతాధికారులకు నివేదికలు పంపారు. ఆ భూమిని సబ్ కలెక్టర్ పరిశీలించారు. అందులో కొన్ని ఏళ్లుగా సాగు చేసుకుని జీవనం సాగిస్తున్నామని ఆ భూమి ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటే తాము బతుకుదెరువు కోల్పోతామని కొందరు రైతులు సబ్ కలెక్టర్ ఎదుట వాపోయారు. ఇన్‌చార్జి తహసీల్దార్ దనుంజయులు, మండల సర్వేయర్ నాగరాజు, సిబ్బంది ఉన్నారు.

చదువుతో పాటు క్రీడలు ముఖ్యమే



పోటీలను ప్రారంభిస్తున్న ఎంపీడీఓ, హెచ్‌ఎం

కలికిరి(వాల్మీకిపురం): విద్యార్థులు చదువుతో పాటు క్రీడలపై కూడా దృష్టి సారించాలని ఎంపీడీఓ మనోహర్‌రాజు అన్నారు. మండలంలోని కొత్తమంచూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం మండల స్థాయి స్కూల్ గేమ్స్ పోటీలను ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ గ్రామీణ విద్యార్థులలో క్రీడాకారులను వెలికి తీయడానికి స్కూల్ గేమ్స్ దోహదపడతాయన్నారు. హెచ్‌ఎం వేషాల ప్రకాష్, స్కూల్‌గేమ్స్ మండల కార్యదర్శి నాగరాజు, ఎస్ఎంసీ చైర్మన్ హరినాథ్, పీడీ రెడ్డివరప్రసాద్ పాల్గొన్నారు.